ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ: 31.07.2024 సమయం 18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. రంగారెడ్డి జిల్లా ముచ్చర్లలో యంగ్ ఇండియా నైపుణ్యాల విశ్వవిద్యాలయంతో పాటు ఫార్మాసిటీలో వెయ్యి ఎకరాల్లో హెల్త్ సిటీని ప్రభుత్వం ఏర్పాటు చేయనుంది.
2. శాసనసభలో బిఆర్ఎస్ మహిళా శాసన సభ్యులు, ఆపార్టీ పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలకు సభలో గందరగోళ పరిస్థితి ఏర్పడింది. దీంతో సభ కొద్ది సేపు వాయిదా పడింది.
3. తమ ప్రభుత్వ పాలనలో సృష్టించిన ఆస్తులను మర్చిపోయి కాంగ్రెస్ తమ ప్రభుత్వం తెచ్చిన అప్పులను తప్పుపట్టడం సరి కాదని బిఆర్ఎస్ విమర్శించింది.
4. త్రిపుర మాజీ ఉపముఖ్యమంత్రి జిష్ణుదేవ్ వర్మ ఈ సాయంత్రం రాష్ట్ర గవర్నర్ గా ప్రమాణ స్వీకారం చేసారు.

సిఎం అసెంబ్లీ

రంగారెడ్డి జిల్లా ముచ్చర్లలో తమ ప్రభుత్వం యంగ్ ఇండియా నైపుణ్య విశ్వవిద్యాలయం ఏర్పాటు చేయనుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు. అక్కడున్న నేషనల్ అకాడమీ ఆఫ్ కన్ స్ట్రక్షన్ ను మరో చోటికి మార్చివేస్తామని, దేశ విదేశాలలో నైపుణ్యతతో పనిచేసేలా స్కిల్ యూనివర్సిటీలో యువతకు నైపుణ్య శిక్షణ ఇస్తామని అన్నారు. స్కిల్ యూనివర్సిటీతో పాటు ఫార్మా సిటీలో వెయ్యి ఎకరాల్లో హెల్త్ సిటీని అభివృద్ధి చేస్తామని తద్వారా రానున్న కాలంలో నగరం ఆరోగ్య రక్షణ హబ్ గా మారుతుందని చెప్పారు. 2024-25 పద్దుల బిల్లుపై చర్చ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ... ఇతర రాష్ట్రాలు, మధ్య ప్రాచ్యం, తదితర దేశాలనుంచి వైద్యం కోసం హైదరాబాద్ కు వస్తున్న వారి సంఖ్య రోజురోజుకూ పెరుగుతోందని చెప్పారు. అదే సమయంలో తమ ప్రభుత్వం క్రీడల మౌళిక సదుపాయాలు అభివృద్ధి చేస్తుందని , ఫార్మాసిటీ భూమిలో అంతర్జాతీయ మ్యాచ్ ల కోసం ప్రపంచ స్టేడియంను నిర్మిస్తుందని తెలిపారు. బాక్సర్ నికత్ జరీన్ కు, బౌలర్ మహ్మద్ సిరాజ్ కు గ్రూప్ వన్ స్థాయి ఉద్యోగాలిస్తామని చెప్పారు. త్వరలోనే ఈ మేరకు ఉద్యోగ పత్రాలు అందజేస్తామన్నారు. స్కిల్ యూనివర్సిటీ, స్టేడియం తో పాటు ఫార్మాసిటీ భూమిలోని 200 ఎకరాల్లో కృత్రిమ మేధ హబ్ ను నిర్మిస్తామన్నారు.

డెస్క్

అసెంబ్లీ

BRS మహిళా సభ్యులు గతంలో పార్టీ మారడంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు ఈ రోజు శాసనసభలో గందరగోళ పరిస్థితులకు దారితీసాయి. అధికార ప్రతిపక్ష సభ్యుల మధ్య దీనిపై జరిగిన వాగ్వివాదం సభా కార్యకలాపాలకు కొంత సేపు అంతరాయం కల్గించింది. సభ్యుల గందరగోళ పరిస్థితులు, ఆందోళన మధ్య సభ కొద్ది సేపు వాయిదా పడింది. ముఖ్యమంత్రికి వ్యతిరేకంగా BRS సభ్యులు స్పీకరు పోడియం వద్ద నినాదాలతో ఆందోళన వ్యక్తం చేశారు. BRS సభ్యుడు తారక రామారావు పద్దులపై మాట్లాడుతున్నప్పుడు ముఖ్యమంత్రి జోక్యం చేసుకుని, ఆయన వెనుక ఉన్న మహిళా సభ్యులను నమ్ముకోవద్దని సూచించారు. 2019 లోక్ సభ ఎన్నికలకు ముందు సబితా ఇంద్రారెడ్డి తనను కాంగ్రెస్ లోకి ఆహ్వానించి తన పూర్తి మద్ధతు ఇస్తానని చెప్పారని, మల్కాజ్ గిరి లోక్ సభ స్థానం అభ్యర్థిగా తనను ప్రకటించియాన్ వెంటనే ఆమె BRS లో చేరారని అన్నారు. ఈ సమయంలో శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్ బాబు జోక్యం చేసుకుని ముఖ్యమంత్రి ఎవరి పేర్లను చెప్పలేదనీ BRS స్బ్యఃయుల వెనుక ఉన్న వారిని నమ్మవద్దని చెప్పారన్నారు. సబితా ఇంద్ర రెడ్డి మాట్లాడుతూ ఫిరాయింపులపై సభలో చర్చించాలని డిమాండ్ చేసారు. ---- ఎం ఎస్ ఎమ్

రేవంత్

శాసనసభలో ఈరోజు 20204-25 ప్రభుత్వ పద్దుల బిల్లుపై చర్చ జరుగుతున్నప్పుడు బిఆర్ఎస్ సభ్యుడు తారకరామారావు సభను తప్పుదోవ పట్టిస్తున్నారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విమర్శించారు. తనకు కేటాయించిన

సమయాన్ని ఆయన ఇందుకోసం ఉపయోగిస్తున్నారని అన్నారు. గత పదేళ్ళ బిఆర్ఎస్ ప్రభుత్వ పనితీరును బట్టి కాంగ్రెస్ కు పట్టం కట్టారని ముఖ్యమంత్రి చెప్పారు. పది నెలలు కూడా పూర్తి చేసుకోని తమ ప్రభుత్వం పై 100 ఆరోపణలు చేసారని అన్నారు. బతుకమ్మ చీరల కాంట్రాక్టులో అవకతవకలు జరిగాయని, సిరిసిల్ల చేనేత కార్మికుల చేత చీరలు నేయించకుండా తారక రామారావు బినామి కి ఈ చీరల కాంట్రాక్టు ఇచ్చి సూరత్ నుంచి చవక బారు చీరలు తీసుకువచ్చారని చెప్పారు. అంతర్జాతీయ విమానాశ్రయానికి ఎంఎంటీఎస్ వేసే ప్రతిపాదనను బిఆర్ఎస్ ప్రభుత్వం తిరస్కరించిందని అంటూ రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వ అభివృద్ధికి నిర్మాణాత్మక సలహాలు ఇస్తే తమ ప్రభుత్వం స్వీకరిస్తుందని అన్నారు.

మిడ్ డే

కెటిఆర్

గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో చేసిన అప్పుల గురించే తప్ప సాధించిన ఆస్తుల గురించి కాంగ్రెస్ ప్రభుత్వం మాట్లాడడంలేదని బిఆర్ఎస్ కార్య నిర్వాహక అధ్యక్షుడు తారకరామారావు విమర్శించారు. శాసనసభలో ఈరోజు 2024-25 ప్రభుత్వ పద్దులపై ఆయన మాట్లాడుతూ.. పదేళ్ళ క్రితం అప్పటి ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి తెలంగాణ చీకటిలో కూరుకుపోతుందని వ్యాఖ్యానించారని గుర్తు చేసారు. గత పదేళ్ళలో రాష్ట్ర సంపద పెరిగిందని ఇప్పటి ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క గతంలో గుర్తించి ఇప్పుడు అధికారంలోకి వచ్చాక తన మాట మార్చుకున్నారని విమర్శించారు. బిఆర్ఎస్ పాలనను విమర్శించే ముందు కాంగ్రెస్ ప్రభుత్వాల వైఫల్యాలపై ఎందుకు చర్చించరని ప్రశ్నించారు. బిఆర్ఎస్ పార్టీ

నిర్మాణాత్మక ప్రతిపక్ష పార్టీగా పనిచేస్తూ.. మంచి నిర్ణయాలను సమర్ధిస్తుందన్నారు.

హెరిటేజ్

సామర్ధ్య నిర్మాణం, అంతర్జాతీయ సహకారం ద్వారా దేశ సంస్కృతి, వారసత్వాలను పరిరక్షించేందుకు ప్రభుత్వం చేస్తున్న కృషిని కేంద్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి  గజేంద్ర సింగ్ షెకావత్ కొనియాడారు. కొత్త ఢిల్లీలో ఈరోజు ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఆ దేశంలో ఈరోజు ముగిసిన ప్రపంచ వారసత్వ కమిటీ సమావేశం భారత దేశం జి 20 సమావేశ నిర్వహణకు  శక్తి సామర్ధ్యాల పెంపుదలకు ఒక నిదర్శనమని పేర్కొన్నారు. దేశంలోని అన్ని ప్రాచీన కట్టడాలను వీలైనంత ఎక్కువగా ప్రపంచ వారసత్వ కట్టడాలలోనికి తీసుకురావడానికి ప్రభుత్వం కృషి చేస్తుందని గజేంద్ర సింగ్ తెలిపారు.

ఎన్ ఎస్ డి

గవర్నర్

త్రిపుర మాజీ ఉపముఖ్యమంత్రి జిష్ణుదేవ్ వర్మ ఈ సాయంత్రం రాష్ట్ర గవర్నర్ గా ప్రమాణ స్వీకారం చేసారు. హై కోర్టు ప్రధాన న్యాయమూర్తి అలోక్ అరాధే కొత్త గవర్నర్ చేత ప్రమాణ స్వీకారం చేయించారు. ప్రత్యేక రాష్ట్రంగా తెలంగాణ ఏర్పడ్డాక నాలుగో గవర్నర్ గా జిష్ణుదేవ్ వర్మ బాధ్యతలు చేపట్టారు. శాసనసభ స్పీకర్ ప్రసాద్ కుమార్, శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, ప్రతిపక్ష

నేతలు ప్రముఖులు, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అంతకుముందు జిష్ణుదేవ్ వర్మకు శంషాబాద్ విమానాశ్రయంలో రేవంత్ రెడ్డి, మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, ఉన్నతాధికారులు స్వాగతం పలికారు.

ఎమ్ఎస్ఎమ్

జనగామ జిల్లా పిటిసి

ఈరోజు జనగామ జిల్లాలోని లింగాల ఘనపురం మండలం మాణిక్యపురం గ్రామ పరిధిలో గల అంగన్వాడీ కేంద్రాన్ని ఈరోజు  జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా సిబ్బంది పనితీరు, చిన్నారులు, గర్భిణీలు, బాలింతల వివరాలను అడిగి తెలుసుకున్నారు. చిన్నారుల నైపుణ్యాలను పరీక్షించారు.            .. పిటిసి, జనగాం

ఆసిఫాబాద్

ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఉప కేంద్రాలలో ప్రజల సంక్షేమం కోసం మెరుగైన వైద్య సేవలు అందించే దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. ఈరోజు  జిల్లాలోని కాగజ్ నగర్ పట్టణంలోని ఎల్లాగౌడ్ తోటలో గల 30 పడకల ప్రభుత్వ ఆసుపత్రిని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారితో కలిసి ఆకస్మికంగా సందర్శించి

ఆసుపత్రిలోని వార్డులు, ల్యాబ్, పరిసరాలు, రక్త నిల్వలు, రిజిస్టర్లు, మందుల రికార్డులను పరిశీలించి ఆస్పత్రిలోని రోగులను పరామర్శించారు.

ఆసిఫాబాద్ జిల్లా, పిటిసి

ఆసిఫాబాద్ 2..

ఆసిఫాబాద్ జిల్లాలో వనమహోత్సవంలో భాగంగా మొక్కలు నాటిన ప్రతిచోట రెండు వరుసల్లో నాటాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. జిల్లా కేంద్రంలోని డిపివో కార్యాలయంలో నిర్వహించిన వనమహోత్సవంలో జిల్లా ఎస్పి డివి శ్రీనివాసరావు, జిల్లా అటవీ శాఖ అధికారి నీరజ్ కుమార్ టిబ్రేవాల్ తో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా లక్ష్యమైన 53 లక్షలు 40 విభాగాలకు కేటాయించినట్లు తెలిపారు.

పిసిఎ ఆక్ట్

1960 జంతువుల పట్ల హింస నిరోధక చట్టానికి సవరణ చేయడానికి చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ ఎంపీ పి బలరాం నాయక్ ఈరోజు ప్రధానమంత్రి నరేంద్రమోదీకి విజ్ఞప్తి చేసారు. మానవులు, జంతువులకు సురక్షితమైన సమాజం ఉండేలా తక్షణమే పార్లమెంటులో 2022 జంతు హింస వ్యతిరేక సవరణ బిల్లును ప్రవేశపెట్టారని ప్రధామంత్రికి రాసిన లేఖలో కోరారు. జంతువుల పట్ల క్రూరంగా ప్రవర్తించే వారికి జరిమానా పెంచాలని ఆయన ఆ లేఖలో కోరారు.

పిఎస్

వెదర్

ఆదిలాబాద్, కొమరం భీమ్ ఆసిఫాబాద్ , మంచిర్యాల్, నిర్మల్, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో రేపు భారీ వర్షం కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. రాష్ట్రంలో వచ్చే 48 గంటల్లో ఈదురు గాలులతో కూడిన జల్లులు పడవచ్చని తెలిపింది.

పిఎస్

**ALL INDIA RADIO : HYDERABAD**

**REGIONAL NEWS BULLETIN 31st JULY, 2024**
**SDP :**

**HR**

**PAGE NO: 01**

**<u>ASSEMBLY:</u>** Ruckus prevailed in the Assembly for nearly 45 minutes following Chief Minister Revanth Reddy's remarks over women MLAs of the BRS party, with BRS raising slogans against Chief Minister and eventually forcing Speaker Prasad Kumar to adjourn the House for 10 minutes. It all began after Chief Minister Revanth Reddy made certain remarks against Bharat Rashtra Samithi (BRS) members P. Sabitha Indra Reddy and V. Sunita Lakshma Reddy leading to a furore in the Legislative Assembly today. Chief Minister who intervened while BRS member K.T. Rama Rao was speaking on Appropriation Bill advised